**బడిలో పాఠం చెప్పిన టీచర్‌ని పెద్దయ్యాక కలిస్తే... ఆ అనుభవం?**

# జి.నాగరత్న కథ

## ఎన్నాళ్లో గడిచాకా... ఇన్నాళ్ళకు కలిసాక!!

'టప్'.

పలకరించినట్లు భుజంపై మెత్తగా రాలి క్రిందకు దొర్లిందో పూవు!

వంగి అపురూపంగా అందుకుని పైకి చూసింది సుధ.

'పసిడి పసుపుకు... పరిమళం పులిమితే ఇలా వుంటుంది....' అని చాటి చెబుతున్నట్లు విరబూసిన ఆ పూల విన్యాసం... దానిపైన కిరీటంలా... ముదురు చందన రంగులో ఇంకా విరియని గుండ్రటి మొగ్గలు... ఇలా ఈ చెట్టుని చూడ్డం క్రొత్తేమి కాకపోయినా అదేమిటో... ప్రతీసారి చూపులకు... వింత అందం అద్ది పెడుతూ అబ్బురపరుస్తుంది!

సుగంధాలు విరజిమ్మే ఆ తాజా పువ్వులు... ఎండిపోయి, చెట్టు మొదట్లో పడినపుడు... పసుపు కొమ్ములు ఆరబోసినట్టు ఆ అందం... చూడ్డానికి మరో వేయి కళ్లు కావాలన్పిస్తుంది!

"ఏయ్ లతా! మట్టి రోడ్డుకు రెండు వైపులా వున్న ఈ చెట్లని చూస్తుంటే... ఆకుపచ్చని చీరకట్టుకున్న ఆంటీలు నుంచుని... చేతుల కొమ్మలతో... పసుపు పూల గుత్తులను పట్టుకుని ఈ దారమ్మటి నడిచి వెళ్ళే మనకు శుభాకాంక్షలు అందిస్తున్నట్టు లేదూ!"

చిన్నప్పుడు తెలిసీ తెలియని బావుకతతో... అంటున్న మాటలను మోసుకొచ్చి వదిలింది ఓ గాలి తెమ్మెర.

"అవునూ... పసుపు రంగుపూలు పూస్తుంది కాబట్టే... 'పసుపు చెట్టు' అని




పేరు పెట్టేసాం. ఇంతకీ దీని బొటానికల్ నేమ్... 'ఫెల్టోఫోరం పెరిజినియా' కదూ!'' తృప్తిగా అనుకొంది.

ఎరుపు వేలపైన... పచ్చికతో నేసిన మెత్తని తివాచీని పరిచి... మొలిచిన మొక్కల సమూహాన్ని, పేరంటానికి పిలిచి కూర్చోబెట్టినట్లు... కనుచూపు ఆనేంతవరకూ పచ్చదనమే! ఆఖరిలో కన్పిస్తున్న

ప్రైమరీ స్కూలు భవనం పిల్లలు కట్టిన బొమ్మరిల్లులా కన్పిస్తోంది!

చెట్లూ - చేమలంటే చిన్నప్పట్నుంచీ చెప్పలేనంత ఇష్టం! అందుకే... ఎమ్మెస్సీకి అప్లై చేస్తున్నప్పుడు... కెమిస్ట్రీ... ఫిజిక్సూ... తీసుకోమని ఇంట్లో వాళ్లెంత పోరు పెట్టినా... పట్టుబట్టి 'బాటనీ' సబ్జెక్ట్ ఒక్కటే రాసి... పాసయ్యింది!

సెలవు లిచ్చారు. ఒక్కసారి బాల్యస్మృతులను గుర్తుకు తెచ్చుకుందామనే ఉత్సాహంలో ఇటువైపు బయలుదేరింది. ముఖ్యంగా 'నర్మద టీచర్ ఎలా వుందో?!'

ఆలోచనల్లో పడిపోయి, ప్లే గ్రౌండ్ వరకు వచ్చేసిన సంగతి గమనించలేదు.

ఎదురుగ్గా... గుంపులుగా వున్న మనిషెత్తు మొక్కలు... ఆసక్తిగా అక్కడకు చేరుకొని... ఓ కొమ్మని చేత్తో అందుకుంది.

బుడగలా వున్న లేత మొగ్గలమధ్య... లైట్ ఊదా రంగు అంచులో విచ్చుకున్న బూడిద రంగు పూలగుచ్ఛాలు! అదో రకపు ఘాటు వాసనతో చేతికి అంటుకునే మెత్తని నూగు!! దాన్ని వేలితో తీసి... పక్కవాళ్ళకి పులిమేసి పరుగెత్తే వాళ్ళం!

బుడగలా ఉబ్బిన మొగ్గలను చేత్తో నొక్కినపుడు 'ఫట్' మంటూ పగిలే చప్పుడు!

ఆ చిన్న చప్పుడు కోసమే... కొమ్మలను వంచి నానా హడావుడి పడేవాళ్లం.

"ఆ పిచ్చిచెట్ల మధ్య మీకేం పని? జిల్లేడు పాలు కళ్లల్లో పడ్డాయంటే గుడ్డి వెధవాయిలౌతారు".

గట్టిగా బెత్తాన్ని అదిలించి కసిరిన డ్రిల్ మాస్టారు చివాట్లు తిరిగి మారు మోగుతున్నట్లు అన్పించి అప్రయత్నంగా కొమ్మని వదిలేసింది!

చిన్ని జ్ఞాపకాన్ని భద్రంగా అట్టే పెట్టుకుని... తిరిగి అందించిన ఆ మొక్కలపైన తెలియని ఆప్యాయత ఒక్కసారిగా పెల్లుబికింది!

"'అంతా' 'జిల్లేడూ' అంటూ జిల్లాయి కొట్టి... నిన్ను పట్టించుకోరని బాధపడకు నేస్తం! మా సైంటిస్ట్లకు నీపైన ఎంత ఆసక్తో... నీకో జిలిబిలి పేరు కూడా పెట్టారు తెల్సా... కెలొట్రోపిస్ జైగాన్షియా' స్వగతంగా అనబోయి.. కొంటెగా పైకే అనేసింది.

అటు వైపు తిరిగి... ఫ్రాక్ అంచులు పెదవితో పట్టుకొని, డ్రాయర్ బొందులు విప్పుకుంటున్న ఒక పాప... ఆ మాటలకు తుళ్లిపడి వెనక్కి చూసి... ఆ పాటే మరిచి తుర్రుమని పారిపోయింది?

ఉప్పొంగి వస్తున్న నవ్వుల కెరటానికి పెదవులు బిగబట్టి గట్లు వేసాయి.

వాన కాలపు వాతావరణం... పట్టపగలే దట్టంగా మబ్బులు పట్టి... సాయంకాలపు ఆహ్లాదాన్ని ఇప్పుడే అందిస్తోంది!

ఒక వార ఒత్తుగా మొలిచిన పచ్చగడ్డి! బాటసారుల అలసటను తీర్చడానికి ఈ పచ్చగడ్డిని మించిన పర్ణశాల మరోటి వుండదు. చెప్పులు విడిచి... రిలాక్స్‌గా కూర్చుంది సుధ!!

చుట్టూ అపుడే విరబూసిన చిట్టి పొట్టి గడ్డిపూవులు! మోకాలిపై గడ్డం ఆన్చి వాటిని సున్నితంగా నిమర సాగింది.

''అసలు అమ్మాయిలకి పూవులనగానే ఎక్కడో పూసే...ఖరీదైన మల్లెలు, గులాబీలే గుర్తుకొస్తాయి కానీ... చేతికి అందుబాటులో గరిక పరకల మాటునుండే గడ్డిపూల వైపు దృష్టే ఆనదు! అసలు మల్లెలో ఏముందని?... సువాసనే తప్ప! గులాబీలు మటుకు ఒట్టి రంగు మురిపమే కదూ! కానీ... ఏ కళా పిపాసో రంగు లొలికే కుంచేతో తొలి రేఖలు గీసినట్టు రేకు రేకులో రూపు దిద్దుకున్న వర్ణచిత్రాలు... గడ్డిపూవులో దాగి వుంటాయని ఎంత మందికి తెలుసు?

ఎత్తయిన చెట్టుకి నిచ్చెన వేసి... సంపెంగలు దూసుకునే చేతులు... నెలకు వంగి... కాళ్ల క్రిందపడి వాడిపోయే గడ్డిబాటలోని పేద పూరేకులను స్పృశించడానికి ఇష్టపడవెందుకో?'' చిన్నగా నిట్టూరుస్తూ ప్రక్కకు మళ్ళింది! చేతి వేళ్ళకు మెత్తగా గుచ్చుకుంది ఓ కొమ్మ! ఎక్కడో పరిచితమైనదిగా అన్పించి... పరీక్షగా చూసింది!

''కరెక్ట్... ఇది 'నేల వుసిరి'... 'ఫిల్లాంథస్ నిరూరి!' తల్లి చంకనొదలని పసి పాపలా ప్రతీ ఆకునూ అంటిపెట్టుకుని చిటికెంత పిందే కాస్తుంది! పేరు వినగానే నోట్లో నీళ్ళూరతాయి కానీ... నేతి బీరకాయలో నేయెంతో ఈ నేల వుసిరిలోని 'వుసిరి' రుచి అంతే!


గాలి విసురుకు నుదిటిపై పడుతున్న ముంగురులని విసుగ్గా పైకి ఎగదోసి... నేలకు అంటుకుపోయి... నలుదిక్కులకూ ఎగ్రబాకుతున్న లేత రెమ్మని చేతిలోకి తీసుకుంది.

మళ్లీ... గతం తాలూకు... చిలిపి జ్ఞాపకాలు!!

''వుసిరి కాయలు ఎవరికి కావాలోచ్!''

''నాకు పులుపంటే ఎంతిష్టమో... ఇవ్వవూ!''

''అలాగా!... సరే, కళ్లు మూసుకుని... నోరు తెరువు!''



సుప్పెట్లో వున్న ఆ కాయలను చప్పున తెరచిన నోట్లో వేసినపుడు... ఆవురావురని నమిలేసి అంతే వేగంతో వూసేసి పుడుక్కుంటూ వెళ్ళిపోయిన విజ్జి గుర్తుకొచ్చింది!

"స్వీట్ రాస్కెల్... ఇప్పుడెక్కడుందో... ఏం చేస్తుందో... నేను గుర్తున్నానో లేదో" మళ్ళీ నెట్టుకొస్తున్న నిట్టూర్పును అణచుకుంటూ... వాచీ చూసుకుంది!

"బాప్రే... అపుడే 11 గంటలు" గబగబా లేచి గడ్డిని దులుపుకుంది.

కొంత దూరంలో... గొడుగు ఆకారంలో వున్న గుబురు ఘెుక్కలో ఎడాపెడా కొడుతూ తూనీగల్ని పట్టుకుంటున్న పిల్లల అరపులు!!

పూల కాడలాంటి తూనీగ తోకకు... పొడవాటి దారం కట్టి ప్రాణం వున్న పతంగ్‌లా ఎగరేస్తున్నారు!

జీవం లేని కాగితం గాలి పట్టాలపై విసుగుపుట్టిందేమో!! ప్చ్! మనుషుల అభిరుచులు రాన్రాను దిగజారిపోతున్నాయి. ఈనాడు మూగజీవులతో చెలగాటం... రేపు మనుష్యులతో కూడానా!?'

ఇంతలో ఎగిరొచ్చి తూనీగ మొహంపై వాలబోతుంటే... ఒక్క వుదుటున విదిలించింది! అంతే!!! దారం తెగిన తూనీగ... ఎగిరిపోయింది! దాని తాలుకు అబ్బాయి పరుగున ఎదురొచ్చాడు.

"చూడు బాబూ!... నీ చేతిలో ఆ మొక్కని... 'గాలివాన చెట్టు' అంటారు. సైంటిఫిక్ నేమేంటో తెల్సా...' 'క్రోటాన్ బాన్ ప్లాండియానవ్!' తూనీగ నుంచి దృష్టి మరల్చాలని చెప్పింది!

"బోడి గొప్పేలే!'... నా తూనీగ పతంగ్‌ని తెంపేసింది చాలక... ఇంక, వచ్చి చెట్ల పేర్లు కూడానా?" బూరెల్లా వుబ్బిన బుగ్గల్తో 'వుఫ్' మంటూ నిట్టూర్చి... చెట్టుని నేలకేసి కొట్టాడు.

"బాబోయ్! ... ఈ గాలివాన చెట్టేమోగాని... వీడు మాత్రం నిజంగా తుఫాన్!"

చిరునవ్వులో చిన్నగా విచ్చుకున్నాయి పెదవులు!!

దూరంగా పాడుబడిన టాంక్ దగ్గర... కాగితం పడవలు వదలుతున్న పిల్లలు—ఆసక్తిగా అక్కడకు చేరుకుని... సిమెంట్ పెచ్చులూడిన గచ్చుపై కూర్చుంది!.

'అడుగంటి వున్న పాచి పట్టిన నీళ్ళు...' అరచేతిలో తీస్కుని చూస్తే ఆకుపచ్చ రంగం తప్ప మరేదీ కన్పించదు. ఒదే... ఒక్క డ్రాప్‌ని స్లైడ్ పై నుంచి, మైక్రోస్కోప్ క్రింద చూస్తే... రకరకాల ఆకారాలలో అలరించే సూక్ష్మ ప్రాణులెన్నో!! అన్నింటికన్నా... 'క్లామిడ్ మోనాస్' బావుంటుంది! వర్షపు చుక్క ఆకారానికి పచ్చరంగు అద్ది, మధ్యలో ఎర్రటి తిలకం దిద్దినట్టు... కొట్టొచ్చినట్టు కన్పించే గుండ్రటి చుక్క... 'ఐ స్పాట్' అంటారు!

ఎక్కడో దూరంగా సైరన్ మ్రోగుతున్న శబ్దం... వాచీలోని టైంని పదకొండున్నరకి సరిచేసుకుంది సుధ! ఆలోచనలన్నీ చెదిరిపోగా... స్కూల్ బిల్డింగ్ వైపు నడిచింది!

దాదాపు పద్నామ్మిదేళ్ళ తర్వాత... ప్రైమరి స్కూల్‌లోకి అడుగుపెడుతుంటే... మరుగుపడిన జ్ఞాపకాలన్నీ కరిగి నీరై... గుండె ఫౌంటెన్‌లోంచి చిమ్ముకొస్తున్న అనుభూతి!!

పాదాలకు అడ్డం పడుతున్న చీర కుచ్చిళ్ళ ముంచేతిలో సుతారంగా పట్టుకుని... ఒక్కో మెట్టే ఎక్కుతోంది! బ్లాక్ షూస్ కంటిన దుమ్ముని... టపాటపా శబ్దంలోదులుపుకుంటూ... పరుగెట్టిన అప్పటి మెట్లే ఇవి... మారలేదు!!

స్కూల్ ఆవరణలోకి అడుగుపెట్టేసరికి... రిజిస్టర్స్ పట్టుకెళ్తున్న ప్యూన్ ఎదురొచ్చాడు.

"నర్మద మేడం వున్నారా?" ఆదుర్దాగా అడిగింది!

"గా టీచరమ్మా!... పక్క రూంలో... పిల్లగాళ్ల బుక్కులు దిద్దుతున్నరు. పిల్వమంటరా!"

"ఒద్దు!... నేనే వేడతా!" అంటూ అటువైపు నడిచింది!

ఇపుడెలా వున్నారో ఆవిడ! ఆమెను తలచుకోగానే మొదట గుర్తుకొచ్చేది ఎరవురంగు నుదుట ఎర్రటి కుంకుమ.. కొప్పులో ఎర్ర మందారం. పెదవుల్ని ఎరుపు చేసే తాంబూలం, కోపమొచ్చినపుడు కళ్లలో మెరిసే ఎర్రజీరలు... దానికి కాంబినేషన్‌గా అదే రంగు కాటన్ చీరలు!... భలే గమ్మత్తుగా అన్పించేది! అంతేకాదు... వుపాధ్యాయ వృత్తికే... విలువను తెచ్చే ఆమె ఆప్యాయతాభిమానాలు, పాఠాలతో పాటు గుణపాఠాల్ని కలబోసి నేర్పే... సహనంతో కూడిన నేర్పరితనం... ఏ విద్యార్థి మరిచి పోలేరావిడను.

గదిని సమీపించేసరికి... మనస్సులో ఎగదోసి పడ్తున్న టెన్షన్!

"మే ఐ కమిన్ మేమ్... ఊహూ టీచర్!" అలవాటుగా మేడం అనాలో... చిన్నప్పటిలా టీచర్ అని సంబోధించాలో తెలియని సంకోచం!!

"యస్... కమిన్!... ఎవరూ"

పిల్లలనుకొని యధాలాపంగా అని చీర కన్పించేసరికి.. కళ్ల జోడుని సవరించుకుంటూ అడిగింది!

"రజవిడేనా... నర్మద టీచర్! తెల్లచీర.... భుజం పై నుంచి కప్పుకున్న పచ్చంచు కొంగు! వైధవ్యానికి గుర్తా? కళ్లల్లో



## వేదాంతం

పీకలదాకా తాగేసిన సదానందం, చిదానందం రోడ్డునపడ్డారు.

"ఒరేయ్.. చిదానందం ఈ జీవితం మూన్నాళ్ళ ముచ్చటరా. ఈ రోజు పుట్టడం, రేపు పెరగడం, ఎల్లుండి చావడం.. అంతే" అన్నాడు సదానందం.

"అయితే ఆవిరం ఎల్లుండి నుంచి నాకు రోజూ 'సారా' ఎవరు తాగిస్తార్రో... నాయనో..." అంటూ ఏడుపు లంకించుకున్నాడు చిదానందం.

ఎస్.ఎస్.ఆర్ (చొప్పింపూడి)

అప్పటి కళేది? ఆ కాఠిన్యం... హుందాతనం... ఎరుపు రంగు ఏమయ్యాయి... మై గుడ్‌నెస్!!''

వూహించినవన్నీ తల్లక్రిందులయ్యేసరికి... తేరుకోడానికి క్షణం పట్టింది!

కళ్లలోంచి చీల్చుకుంటూ వెళ్ళి... హృదయాన్ని తెరచి చదువు తున్నట్టున్న ఆ అమ్మాయి చూపులు... ఆవిడను ఆశ్చర్య పరుస్తున్నాయి.

''ఎవరదీ?... ఏం కావాలి?'' మళ్ళీ అడిగింది!

''నా పేరాండి... జి.సుధ! సెవెన్త్‌క్లాస్ 'బి' సెక్షన్... రోల్‌నెంబర్ పది! పద మూడేళ్ళ క్రితం... మీరు మా క్లాస్ టీచర్!'' బట్టీ పట్టిన పాఠాన్ని అప్పచెబుతున్నట్లు చేతులు కట్టుకొని చిలిపిగా చెప్పింది!

''ఎవరూ... సుధే! గుర్తుపట్టలేకపోయాను సుమా! ఇంతప్పుడు గౌనులో చూసాను. అల్లరి మొహంలో ఎంత గంభీరమొచ్చిందే! అస్సలు నువ్వేనా అన్పిస్తోంది!''

''వూ... చెప్పు... ఏమిటి విశేషాలు... ఎలా చదువుతున్నావు? ఏ క్లాస్‌లో వున్నావు?''

సాగదీసి మాట్లాడే అలవాటు ఇంకా మారలేదన్నమాట! వుల్లాసంగా విశేషాలు చెప్పింది సుధ.

''ఎంత మంది స్టూడెంట్స్‌కి చదువు చెప్తున్నా... మీ బాచ్ మటుకు బాగా గుర్తుండి పోయింది! అప్పటి చదువుల తీరు... ఆ వినయ విధేయతలు... ఆ తీరే వేరనుకో!''

టేబిల్‌పైనున్న బెత్తాన్ని చేత్తో అటూ ఇటూ త్రిప్పుతూ... నవ్వుతూ.. ఆలకిస్తోంది సుధ.

'అవునూ... అపుడు ముందు వరుసలో చేతికందేటట్టు కూర్చుండేదానివి! అందుకే... దెబ్బలు నాలుగేక్కువే పడేవి! ఒక్కోసారి అన్పిస్తుంది!... వీళ్ళంతా నాపైన కక్షతో కోపం పెంచుకోరు కదా అని!''

ఆమె పలుకుల్లో సన్నటి వణుకు... మనస్సులో ములుకుల్లా గుచ్చుకున్నాయి.

'శ్రేయస్సును ఆశించి తిట్టిన అప్పటి చివాట్లు మించిన విలువైన ఆశీస్సులు ఇంకేముంటాయి?! చాచిన చేతిపై... కందేటట్టు కొట్టిన దెబ్బలే కాదు... 'ముచ్చటైన అక్షరాలు' అని మురిసి... చేతి వ్రేళ్ళను లాక్కొని చుంబించిన ఆ 'తీపి ముద్దులు' కూడా గుర్తున్నాయి! హృదయంలో ముద్రించుకుపోయిన మీ జ్ఞాపకాలు చెదిరిపోయేవి... నా గుండె చలనం స్థంభించి... తనువును మట్టి పాల్జేసినపుడే!'' వుద్వేగంతో ఎలుగెత్తి చెప్పాలనుకుంది!

'అబ్బో... ఎన్ని మాటలు నేర్చావే?'' అని సాగదీసి ఎక్కడ అడుగుతారో అనుకుని వూరుకుంది.

''వూహూ... అవేం గుర్తుకు రావు టీచర్!'' మొహమాటంతో తలదించుకుని మాట మార్చేసింది.

''అన్నట్టు మరిచా? ఏం తీసుకుందాం... కాఫీనా... టీనా?

యూకూత్... దో వాయ్!" మరో మాటను పోటేయక... అయ్యింది వెక్కిస్తూ అటెండర్‌ని కేకేసి చెప్పింది!

టీ సిప్ చేస్తున్నంతసేపు ఇద్దరి మధ్యా మౌనం! కప్పుని అధరాం కానించి దీర్ఘంగా బైటికి చూస్తూ ఏదో ఆలోచిస్తున్నా రావిడ.

కొంపదీసి తను క్లాస్‌లో చేసిన అల్లరి గుర్తుకు తెచ్చుకోవడంలేదు కదా!

అసంకల్పితంగా ఆలోచనలు వెనక్కు మళ్ళాయి.

ఆ రోజు... లాస్ట్ పిరియడ్ మాథ్స్ తీసుకుంటున్నారు ఆవిడ! అసలే ఆఖరి గంట! ఆకలి దంచేస్తోంది!... చెప్తున్న పాఠం తలకెక్కక... అందరికీ ఒకటే ఆవలింతలు!!

"ష్.. లతా!,... అక్కడ గ్రౌండ్లో గడ్డి మేస్తోంది... అది... ఆవా... గేదా... మన్నుపోతా?"

'గేదే!'

'ప్చ్'!... ఆ. గేదేగా పుట్టినా బావుండేది!'

"అదేం... పాపం!"

"పిచ్చి మొద్దూ!... ఎందుకేమిటి?... ఎప్పుడాకలేస్తే అప్పుడు కావల్సినంత పచ్చగడ్డిని పరాపరా నమిలి తినొచ్చు! అదీగాక... ఏపనీ తెలుసుకోవాల్సిన పనుండదు. చేతులు, మూతులు అసలే కడుక్కోనక్కర్లేదు!"

ఇంతలో ఎలా చూసిందో గాని ఇద్దర్నీ వెక్కి పట్టి లేపింది టీచర్.

"ఏమిటా సొల్లు కబుర్లు... ఏం మాట్లాడుకుంటున్నారేం?" ముందు లతనే అడిగింది!

పట్టని నా కళ్లలో అర్థింపు! చెప్పమని ఆవిడ కళ్లలో ఆగ్రహం!... చివరికి చెప్పేసింది!

"ఏమ్ సుధా!... లాయర్ అవాలనుకుంటారు ఎవరైనా, గేదెగా పుట్టాలనుందా... గొప్ప కోరికే... చూడూ!... గేదేగా పుడతావో... గాడిదై ఓండ్ర పెడతావో నీ యిష్టం... కానీ మరో జన్మంటూ వుంటే... నా స్టూడెంటై మాత్రం పుట్టొద్దు! అబ్బబ్బా... మిమ్మల్ని అదుపులో పెట్టడానికి పిడికెడన్నం ఎక్కువ తినాల్సొస్తుంది నేను!"... ఆ రోజు పాఠం

## గుండు కట్నం



ప్రభుత్వం, ప్రజాసంక్షేమ సంస్థలు ఎంత మొత్తుకుంటున్నా వరకట్నం ఇంకా అంటువ్యాధిలా సమాజాన్ని పట్టి పీడిస్తూనే ఉంది. అలాగే బీహార్‌లోని ధార్‌బాద్ దగ్గరలోని పాతుదిన్‌లో ఈ మధ్య ఓ పెళ్లి అయింది. మగపెళ్లివారు స్కూటర్ కట్నంగా డిమాండ్ చెయ్యడంతో ఆడపెళ్లి వారికి ఒళ్లు మండింది. వెంటనే పెళ్లి కాగానే పెళ్లికొడుకు, అతని తండ్రి, తల్లి, అన్నగార్ల తలలను మున్నగాగొరిగి గాడిదమీద ఊరేగించడంతో... వాళ్లు దారిలోకి వచ్చారట! ఇదేదో బాగుంది కదూ! పెళ్లికొడుకులూ... తస్మాత్ జాగ్రత్త!

—జూపిటర్

చెప్పలేదు... తిట్టడమూ ఆపలేదు.

క్లాస్‌కి ఫస్ట్ రాగానే సరిపోదు! క్రమశిక్షణ ముఖ్యం! నీలాంటి అల్లరి పిల్లల్కి చెప్పడం నా వల్లకాదు!... జంట కవుల్లా పక్క పక్కనే కూర్చుని ముచ్చట్లు పెట్టుకుంటారు. పోనీ కదాని వూర్కునే కొద్దీ... పుట్టికెక్కుతున్నారు!'' అగ్గిలా భగ్గుమంటున్న ఆమె కోపం... బిక్కమొహం వేసి చూస్తున్న పిల్లల్ని చూసేసరికి అయిసులా చల్లబడి పోయింది!

''చదువులో చురుకుదనమే కాదమ్మా... వినయం అణుకువ కూడా కావాలి! రేపటి భవిష్యత్‌కి బాధ్యులు అమ్మా నాన్నలకంటే ముందు టీచర్స్! ఇపుడెలా అల్లరి చేసినా ఫరవాలేదు! రేపు పెరిగి పెద్ద చదువుల కెళ్ళాక... మీ ప్రవర్తన చూసి... మంచైనా, చెడైనా... మీకు పాఠం నేర్పిన పంతులెవరు?... అంటారు ఓనమాలుతో నడకనేర్పి... పూల బాటవైపు వదలటం వరకే మాకు సాధ్యమౌతుంది! మేము సాధించలేని ఆశల్ని... మీరు సాధిస్తే మాసి సంతోషించాలనే ఆశయంతో ఎన్నో చెప్తుంటాము! కానీ... ఇలా సతాయిస్తూ... సాధించమని కాదు!!' భుజం తట్టి వెళ్ళిపోయారు.

ఎంత విలువైన మాటలు!! ఉపుడు అంతగా అర్థంకాలేదు! అర్థమయినపుడు ఆర్ద్రమవ్వని క్షణం లేదు!

ఆర్తిగా ఆమె వైపు చూడసాగింది సుధ! ఏదో చెప్పబోతూ చటుక్కున తిరిగి చూశాయి ఆమె కళ్లు. ఇరువురి చూపులు ఒక్క క్షణం మెలికబడి విడిపోయాయి.

''ఏడేళ్ళక్రితం నీ ఫ్రెండ్ లత కూడా వచ్చింది! అక్కయ్య కూతుర్ని జాయిన్ చేయడానికి... తనకి సెంట్రల్ యూనివర్శిటీలో సీటు దొరికిందట! నేననుకున్నట్టే మీరంతా ప్రయోజకులవుతున్నారా! మమ్మల్ని మరచిపోకుండా, ఎపుడైనా వచ్చి ఇలా పలకరించి పోతుంటే ఎంత ఆనందంగా వుంటుందో మాకు!''

ఒక్కసారే ఆమె స్వరంలో చిత్రమైన మార్పు! పొత్తిళ్ల నుంచి పసిపాపను తీసి దూరంగా వుంచిన భావం!

సుధ మనస్సు కొండంత దిగులును మోస్తున్నట్టు బరువెక్కింది. మాటల్లో తేల్చలేని వెలితి. ఏదో లోటు!

మునుపటిలా చనువుగా చివాట్లు వేయరేం? కనీసం ఖంగుమనే కంఠంతో కాస్సేపు ఏకధాటిగా మాట్లాడినా బావున్ను... మనస్సు ఇసుకలో ఇంకిపోయిన జ్ఞాపకాలు చెమర్చి నీటి వూటలా వుబికి రావూ!

ఆనాటి రోజులు అప్పటి ఆనందం... ఇక తిరిగి కన్పించదా!

ఎవరో పై అధికారితో మాట్లాడినట్టు మాటల్లో గౌరవం చేతల్లో తడబాటు... చూపిస్తున్నారేం!

హు... మనిషిని కాలం మార్చేస్తుందంటే ఇదేనేమో! తనకే శక్తివుంటే... పరుగులు తీస్తూ మమతల్ని మరుగున పారేస్తున్న కాల చక్రాన్ని గిర్రునవెనక్కి త్రిప్పి... కదలకుండా ఆ స్థంభానికి కట్టేసేదే''.

ఆఖరి పిరియడ్ గంట మ్రోగింది!

'ఇక వెళ్లొస్తాను టీచర్!' మనస్ఫూర్తిగా నమస్కరించింది సుధ.

"అపుడపుడూ వస్తుండమ్మా... మిగతా టీచర్స్ కూడా గుర్తుచేస్తుంటారు నిన్ను! పద... నాకూ క్లాసుంది! ఈ పుస్తకాలని స్టాఫ్ రూంలో పెట్టేసి..." టేబిల్‌పై రెండు చేతుల భారం వేసి.... కష్టం మీద లేచారు.

ఇలా ఇవ్వండి నేను తీసుకెళ్ళి పెట్టేస్తాను! ఆవిడ అందుకోకముందే బుక్స్‌ని లాక్కున్నట్టు అందుకుంది.

ఆవిడ మొహంలో అస్పష్టంగా మెరిసిన వెలుగు... నీవు మారలేదు సుమా ... అన్నట్టు!!

స్టాఫ్ రూంలో బుక్స్ వుంచి... మంచి నీళ్ల త్రాగి... పరధ్యానంగా ఆలోచిస్తూ నడుస్తోంది!

'ఏమిటా సొల్లు ఖబుర్లు!... ఏం మాట్లాడు కుంటున్నారేం?... అబ్బబ్బా... మీలాంటి అల్లరి పిల్లల్ని అదుపులో పెట్టడం నావల్లకాదిక!

పోయిన ప్రాణం టపీమని లేచొచ్చినట్లైంది!... గబా గబా కిటికీ దగ్గరకెళ్లి ఓరగా చూసింది.

అవును... ఖంగు మంటున్న ఆ కంఠం నర్మదా టీచర్‌దే అప్పటిలా అదే కోపం... అవే ఎరుపు జీరలు... అవే మాటలు! మనిషి మారలేదు. ధోరణీకూడా!! నేశాశించింది ఇదే... ఇంతే చాలు.!!

ఆనంద తాకిడికి తట్టుకోలేక పోతోంది మనస్సు! అలాగే గోడకి చేరగిలబడి తన్మయంతో కళ్లు మూసుకుంది!

స్వాతి చినుకులా జారుతున్న ఆ మధురానుభూతిని అపురూపంగా అందుకుని గుండెకు అదుముకోడానికి... మనస్సు ముత్యపు చిప్పలా దోసిళ్ళు పట్టింది!!

